# మనం విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

శుక్రవారం | 20 | సెప్టెంబర్ | 2024 పేజీలు: 9




# ఈ రోడ్డులో ప్రయాణం.. "దారుణం... దౌర్భాగ్యం"

**ముప్పాతిప్పలు పెడుతున్న.. మూడు వందల అడుగుల రోడ్డు..!!..**

**డైట్ కాలేజ్ సమీపంలో హై వే కనెక్టివ్ రోడ్డు భయానాకం**

**పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు**

**ఇటీవల వర్షాలు కు భారీ గోతుల తో అద్వాన స్థితి కి చేరిన వైనం...**

**వాహన దారులకు తప్పని " తీరని కష్టాలు"**

**ప్రజా ప్రతినిధులు శాశ్వత పరిష్కరం చూపాలని ప్రజలు, వాహన దారులు విజ్ఞప్తి**



అనకాపల్లి, సెప్టెంబర్ 19 (మనం ప్రతినిధి): అనకాపల్లి పట్టణానికి ముఖ ద్వారమైన డైట్ కాలేజ్ సమీపంలో హై వే కనెక్టివ్ రోడ్డు అతి భయానాకంగా తయారం య్యింది. గత వైసీపీ ప్రభుత్వం మంత్రి గుడివాడ అమర్నాథ్ నెత్రుత్వం లో అనకాపల్లి పట్టణంలో డైట్ కాలేజ్ జంక్షన్ నుండి, సుంకరమెట్ట, సబ్బవరం రోడ్డు, నెహ్రు చౌక్, గుండాల వీధి వరకు సెంట్రల్ లైటింగ్ తో రోడ్ల విస్తరణ, డివైడర్లు, వాటి పై మొక్కలు నాటే కార్యక్రమం కు శ్రీకారం చుట్టి అన్ని పనులు పూర్తి చేశారు. అయితే సార్వత్రిక ఎన్నికలు కోడ్, తదితర కారణాలు వలన సుంకరమెట్ట నుండి డైట్ కాలేజ్ జంక్షన్ వరకు వైజాగ్ వెళ్లే దారిలో 300 అడుగులు మేర మాత్రమే రోడ్డు నిర్మాణం పనులు నిలిచిపోయి 6 నెలలు పైనే అవుతుంది. అప్పటి నుండి ..మిగతా 2లో

# సేవకులకు సత్కారం.. ఔత్సాహికులకు సహకారం

**దివ్యాంగులకు వివిధ రూపాల్లో ఆర్థిక సహాయం అందించిన దాతలను సత్కరించిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్**




విశాఖపట్టణం, సెప్టెంబర్ 19 మనం న్యూస్ : విశాఖపట్టణంలోని ఏయూ మెరైన్ గ్రౌండ్ లో 11 రోజుల పాటు నిర్వహించతలపెట్టిన దివ్య కళా మేళాకు సహకరించిన వివిధ కంపెనీల ప్రతినిధులకు, వివిధ యూనిట్లు ఏర్పాటు ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు ముందుకొచ్చిన ఔత్సాహికులకు కేంద్ర, రాష్ట్ర ప్రతినిధులు సహకారం అందించారు. ఈ నెల 19 నుంచి 29వ తేదీ వరకు జరిగే మేళా నిర్వహణకు, దివ్యాంగులకు వివిధ రూపాల్లో ఆర్థిక సహాయం అందించిన దాతలను రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ ..మిగతా 2లో

# చినుకు పడితే చెరువులే..

**చెరువులను తలపించిన ఢీ మార్ట్, రేవళ్ళ పాలెం ప్రాంతాలు** 2





**విశాఖలో సఫాయి మిత్ర కార్మికులకు కేంద్ర మంత్రిచే**

## జెసిబి వాహనాలు, పిపిఇ కిట్లు అందజేత

( వార్త మెయిన్ లో)

# అన్న క్యాంటీన్‌లు ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ శ్రీ భరత్, టీడీపీ ఇన్చార్జి సుధాకర్ , బిజెపి నేతలు**

**కేజీహెచ్, టర్నల్ చౌట్రి, ఫ్రూట్ మార్కెట్ ప్రాంతాల్లో ప్రారంభం**

విశాఖపట్నం సెప్టెంబర్ 19 మనం న్యూస్: దక్షిణ నియోజకవర్గం లో కేజీహెచ్, టర్నల్ చౌట్రి, ఫ్రూట్ మార్కెట్ ప్రాంతాల్లో అన్న క్యాంటీన్ లను విశాఖ ఎంపీ శ్రీ భరత్ , స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ , టీడీపీ సౌత్ ఇన్చార్జి సుధాకర్ అన్న క్యాంటీన్ లను గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కూటమి నేతలతో కలసి పలువురికి స్వయంగా వడ్డించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలకు రుచికరమైన , నాణ్యమైన ఆహారం 5 రూపాయలకు అందించిన గొప్ప విషయం అని అన్నారు. పేదలకు అవసరమైన ప్రదేశాలలో ఏర్పాటు చేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి హామీ నెరవేర్చడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కూటమి శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చినుకు పడితే చెరువులే..

**చెరువులను తలపించిన థీ మార్ట్, రేవళ్ళ పాలెం ప్రాంతాలు**



మధురవాడ సెప్టెంబరు 20 మనం న్యూస్....మధురవాడ ప్రాంతంలో గురువారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా చల్లబడి ఉరుములు, మెరుపులు తో భారీ వర్షం పడింది. కురిసిన భారీ వర్షానికి ఒక్కసారిగా మధురవాడ పై వంతెన కూడలి, రేవళ్ళ పాలెం ప్రాంతాలన్నీ జలమయమాయ్యాయి. దీనితో ఆ ప్రాంతాలన్నీ చెరువులను తలపించాయి. అటువైపుగా వచ్చిన వాహనాదరులు ఇబ్బందులకు గురయ్యారు. మధురవాడ పై వంతెన కూడలి వద్ద సేవ మార్గాలు పక్కన డ్రైన్లు ఇబ్బందిగా మారడంతో వర్షపు నీరు పోయేందుకు మార్గం లేకుండా పోయింది.అలాగే రేవళ్ళ పాలెం ప్రాంతంలో మాస్టర్ ప్లాన్ రహదారి నిమిత్తం టీడీర్ నష్టపరిహారం కల్పిస్తామని ఇప్పటివరకు నష్టపరిహారం చెల్లించలేదు. దీనితో సిద్ధిలావస్థలో భావన నిర్మాణలు మూలంగా కాలువలు లేక వర్షపు నీరు పోయేందుకు మార్గం లేక ఆ ప్రాంతాలన్నీ చెరువులు మాయంగా తలపించాయి.వర్షపు నీరు పోయే మార్గం చూసి సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరారు.

# సేవకులకు సత్కారం..

# ఔత్సాహికులకు సహకారం




**మొదటి పేజీ తరువాయి...**

సత్కరించారు. వారికి జ్ఞాపికలు అందజేశారు. దివ్యాంగుల ఉపకరణాల కొరకు సీఎస్సార్ కింద రూ.50 లక్షలు అందించిన ఐ.ఒ.సి.ఎల్., రూ.15 లక్షల అందజేసిన దివిస్ ల్యాబొరేటరీ, రూ.20 లక్షలు సమకూర్చిన హెచ్.పి.సి.ఎల్., రూ.10 లక్షలు అందించిన గెయిల్, రూ.15 లక్షలు ఇచ్చిన కోరమాండల్, రూ.4 లక్షలు అందించిన ఏపీడీఐఐసీ ప్రతినిధులను రాష్ట్ర గవర్నర్, కేంద్ర మంత్రి అభినందించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల ద్వారా వివిధ యూనిట్లు నెలకొల్పేందుకు గాను ఔత్సాహికులకు గవర్నర్, కేంద్ర మంత్రి చేతుల మీదుగా రుణ పత్రాలు అందజేశారు. డెయిరీ, గొర్రెల ఫాం, ఫ్యాన్సీ స్టోర్, పేపర్ ఇండస్ట్రీ యూనిట్ తదితర వ్యాపారాల నిర్వహణ కోసం పది మందికి రూ.27 లక్షల రుణాలను వేర్వేరుగా మంజూరు చేస్తూ సంబంధిత పత్రాలను అందించారు.

కార్యక్రమంలో విశాఖపట్టణం ఎంపీ శ్రీభరత్, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, విభిన్న ప్రతిభావంతుల శాఖ డైరెక్టర్, జిల్లా సహాయ సంచాలకులు మాధవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డులో ప్రయాణం.. "దారుణం... దౌర్భాగ్యం"

**మొదటి పేజీ తరువాయి...**

ఈ దారి లో ఎప్పుడు రద్దీ గా ఉండే వేలాది వాహనాలు ప్రయాణించే ఈ దారి భారీ గొయ్యిలు గా మారిపోయింది. వర్షాలు కు పెద్ద చేపల చెరువు లాగా మారిపోతుంది. దీనితో ఈ రోడ్డు లో ప్రయాణం అతి దారుణం దౌర్భాగ్యం గా దుర్మార్గంగా తయారై వాహనాలు దారులు, ప్రయాణికులు 300 మూడు వందల అడుగుల రోడ్డు ముప్పాతిప్పలు పెడుతూ వాహన దారులకు తప్పని తీరని కష్టాలు చూపిస్తుంది. ఈ మెయిన్ రోడ్డు దుస్థితి ఎప్పటికి మారని రీతిలో కుక్క తోక వంకరలా వాహనదారులకు, ప్రయాణికులు కు తీవ్ర ఆగచాట్లు గురి చేస్తూ ఎక్కడ వేసిన గొంగళి అన్న చందంగా ప్రజలు కు అందని ద్రాక్ష పండులా అర్ధ సంవత్సరం కాలంగా నెలలు తరబడి తీరని సమస్యగా తిష్ట వేసుకొని కూర్చుంది. చిన్నపాటి వర్షాలు కు మళ్ళీ గొయ్యిలు ఏర్పడి వర్షపు నీరు నిలిచిపోయి ఈ దారి లో ఏక రీతిగా పగలు, రాత్రి తేడా లేకుండా తిరుగుతున్న వాహనాల దాటికి అద్వానంగా తయారైయింది. ఇక్కడ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం తో చినుకు పడితే చాలు 300 అడుగుల మేర వర్షపు నీరు నిలిచిపోయి ఈ రోడ్డు ధ్వంసం తో పాటు ప్రయాణికులు, వాహనదారులు, అనకాపల్లి జిల్లా కేంద్రం లో వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు కు ప్రతిరోజు హాజరయ్యే ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, దినసరి కూలీలు, పాఠశాల, కళాశాలలకు వెళ్ళే విద్యార్థులు ఈ రోడ్డు తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రజా ప్రతినిధులు, అధికారులు త్రిశంకు స్వర్గం లా వదిలేశారు. వర్షాలు జోరుగా పడితే గొయ్యిలలో నీరు చేరి పెద్ద చెరువుల ను తలపిస్తుంది. మోకాలు లోతు నీళ్లలో భారీ గొయ్యిల నడుమ ప్రయాణం చేయడానికి వర్షకాలంలో రాత్రి, పగలు వాహనదారులు భయాందోళనలు చెందుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజలు, వాహనదారులు ఈ దయనీయమైన రోడ్డు లో పడుతున్న ఇబ్బందులు దృష్టించి అధికారులు, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే లు ఈ రోడ్డు సమస్య కు శాశ్వత పరిష్కరం కల్పించి ప్రజలు పడుతున్న ఇబ్బందులు నుండి విముక్తి కలిగించాలని కోరుతున్నారు.

# భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి పేరును నామకరణం

**హర్షం వ్యక్తం చేసిన అనకాపల్లి ఎంపీ సీ.ఎం రమేష్**




అనకాపల్లి, సెప్టెంబర్ 19 (మనం ప్రతినిధి): ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ క్యాబినెట్ సమావేశంలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరును ఖరారు చేస్తూ క్యాబినెట్ ఆమోదముద్ర వేసిన నేపథ్యంలో అనకాపల్లి ఎం.పీ సీ.ఎం రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు కు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం ఆ మహానుభావునికి మనం సమర్పించుకునే ఘన నివాళి అని ఆయన కీర్తిని ప్రపంచం నలు చెరుగులా వ్యాప్తి చేసే చక్కని నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం అని పేర్కొన్నారు. చిన్న వయసులోనే స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ పాలకులను ఎదిరించి తెల్ల దొరల తూటాలకు నేలకొరిగిన ఒక మహావీరుడిని ఈ రకంగా స్మరించుకోవడం మన తెలుగు జాతి అదృష్టం ప్రతి ఒక్కరు గర్వించదగ్గ అంశం అని తెలిపారు. దాదాపు 2200 ఎకరాల్లో తొలి విడతలో భాగంగా రూ.4502 కోట్లతో విమానాశ్రయ పనులు జరుగుతున్నాయని ఇటీవలే మన కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు సైతం 2026 జూన్ నాటికి పనులు పూర్తి చేయడమే లక్ష్యం అని తెలియజేసారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్వాతంత్ర సమరయోధులు, దేశం గర్వించదగ్గ మహానుభావుల పేర్లను పథకాలకు పెట్టడంతో ఒక మంచి సంప్రదాయానికి శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం తీసుకున్న మరో ఉన్నతమైన నిర్ణయం అని తెలియజేసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ కి, కేబినెట్ మంత్రి వర్గం కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. వెనకబడిన ఉత్తరాంధ్రకు ఎయిర్ పోర్టు గ్రోత్ ఇంజన్ కాబోతోంది అని కూటమి ప్రభుత్వంలో అంతర్జాతీయ స్థాయిలో మన ప్రాంతానికి ఉన్నతమైన గుర్తింపు,గౌరవం లభిస్తుందని ఆకాంక్షించారు.

# ఏ .పి సాండ్  మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్ ద్వారా ఇసుక సరఫరా



**పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**



ఇసుకను బుక్ చేసుకోవడంతో పాటు ఇసుక సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏ.పి శాండ్ మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం ఏ.పి సాండ్ మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆన్లైన్ లేదా గ్రామ వార్డ్ సచివాలయంలో ఇసుకను ఉదయం 10.30 నుంచి 5-00 గంటల వరకు బుకింగ్ ఆర్డర్ తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు.ముఖ్యమంత్రి వర్చువల్ కాన్ఫరెన్స్ లో అనకాపల్లి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ , జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, మైన్స్ అండ్ జియాలజీ శాఖ ,జిల్లా పంచాయతీ అధికారి, డిస్టిక్ శాండ్ కమిటీ మెంబర్లు తో పాటు ఇతర జిల్లా అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లాలో ఇసుక వినియోగదారులకు సూచనలు మరియు ఇసుక రవాణా వాహనదారులకు సూచనలకు సంబంధించిన గోడ పత్రికను (పోస్టర్స్)జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి

## సెప్టెంబర్ 30 మహాధర్నా




విశాఖపట్నం సెప్టెంబర్ 20 మనం న్యూస్: దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, మరియు ప్రైవేట్ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని కోరుతూ సెప్టెంబర్ 30వ తేదీన జివియంసి గాంధీ విగ్రహం వద్ద మహా ధర్నా జరుగుతుందని ఈ ధర్నాలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్న పర్మినెంట్ కానీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ జగదాంబ సిఐటియు ఆఫీసులో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి కుమార్ మాట్లాడుతూ రోజురోజుకీ ప్రభుత్వ రంగ సంస్థలలో పర్మనెంట్ కార్మికుల సంఖ్య తగ్గుతుందని వీరి స్థానంలో కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. ఉదాహరణకు విశాఖపట్నం పోర్టు ఈ డాక్‌లో సుమారు 2400మంది పర్మినెంట్ కార్మికులు వుండగా 10వేల మంది ఉన్నారని, షిప్‌యార్డ్‌లో 700మంది పర్మినెంట్ కార్మికులు ఉండగా 2000 మంది కాంట్రాక్ట్ కార్మికులు వున్నారు. హెచ్‌పిసిఎల్‌లో 600మంది పర్మినెంట్ కార్మికులు ఉండగా సుమారు 10వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారన్నారు. ఇలా రైల్వే, విద్యుత్, ఆర్.టి.సి., యూనివర్శిటీ మరియు రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో వేలాది మంది కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. సంపద సృష్టిస్తున్న ఈ కాంట్రాక్ట్ కార్మికులకు ఏ విధమైన కార్మిక చట్టాలు, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అమలు కావటం లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం శాశ్వత స్వభావం కలిగిన పనులు చేస్తున్న వారందరికీ "సమాన పనికి - సమాన వేతనం" చెల్లించాలని ఉత్తర్వులు ఉన్నా ఎక్కడా చెల్లించటం లేదన్నారు. చెల్లించని యాజమాన్యాలపై ఏ విధమైన చట్టపరమైన చర్యలు తీసుకోవటం లేదన్నారు. అలాగే కేంద్రప్రభుత్వం వేసిన కమిటీ సిఫార్సుల మేరకు కనీస వేతనం 26 వేల రూపాయలకు తక్కువ లేకుండా చెల్లించాలని చెప్పినా ఎక్కడ అమలు కావటం లేదన్నారు. 2006 నుండి మన రాష్ట్రంలో కనీస వేతనాల జివోలు సవరించటంలేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచుతూ ప్రభుత్వం జివోలు విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

గతంలో 5 సంవత్సరాల పాటు కాంట్రాక్ట్, కంటిమ్‌జెంట్, టైమ్‌స్కేల్ ఇలా ఏ పేరుతో పనిచేసిన వారిని రెగ్యులర్ చేసే వారిని ఇప్పుడు పర్మినెంట్ అనే విధానామే ప్రభుత్వాలు పాటించడం లేదన్నారు. ఆప్కాస్ పేరుతో ఉద్యోగంలో చేరిన నాటి నుండి రిటైర్‌మెంట్ అయ్యేవరకు పర్మినెంట్ అయ్యే అవకాశం లేదన్నారు. దేశ రక్షణ రంగంలో కూడా కాంట్రాక్ట్ పద్ధతిని, ఫిక్స్‌డ్ టెర్మ్ ఎంప్లాయిమెంట్ పద్ధతిని అమలు చేయడం దుర్మార్గమన్నారు. తక్షణమై కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, టైమ్ స్కేల్, కంటిమ్‌జెంట్, డైలీవేజ్ ఇలా ఏ పేరుతో పని చేసిన పర్మినెంట్ కాని వర్కర్లందరీని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేసారు. ఈ నెల 30వ తేదిన సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కనీస వేతనం రూ॥26,000/%-%లు తక్కువ లేకుండా ఇవ్వాలని, పర్మినెంటేతర కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరుతూ జరుగుతున్న మహాధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా కోరారు.

ఈ ప్రెస్‌మీట్‌లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.వెంకటరెడ్డి, కె.ఎం.కుమార్‌మంగళం, పి.మణి, కార్యదర్శులు బి.జగన్, జి.అప్పలరాజు పాల్గొన్నారు.



# సుదర్శన యాగానికి పోటెత్తిన భక్తులు

విశాఖపట్నం, సెప్టెంబర్ 20 మనం న్యూస్: ఆరిలోవ ఎర్ని దుర్గమాంబ ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న చండీ సహిత సుదర్శన యాగానికి భక్తులు పోటెత్తారు అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు భక్తుల సహస్రాలతో సామూహిక రుద్రాభి షేకాలు నిర్వహించారు బాలభాను అర్చక మరియు పురోహిత సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాగంలో రెండో రోజు వల్లి దేవ సేన సమేత సుబ్రమణ్య స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు వేద పండితులు అమ్మవారిని పరమేశ్వరున్ని స్తుతిస్తూ సాగిన ఈ యాగంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు టిడిపి నాయకులు ఒమ్మి సన్యాసిరావు యాగంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వ చనం అందజేశారు.



# అక్టోబర్ 1,2,3 తేదీలలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు

విశాఖపట్నం , సెప్టెంబర్ 19 మనం న్యూస్ , స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం అక్టోబర్ 1.2,3 తేదీలలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు కార్మికవర్గం సిద్ధంగా ఉండాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి. ఆదినారాయణ పిలుపు నిచ్చారు . స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా చేపడుతున్న రిలే దీక్షలు గురువారం 1316 వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో ఏ. ఐ టి యూ సి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి ఆదినారాయణ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం అక్టోబర్ 1 నుంచి మూడు రోజుల పాటు ధర్నాలు ,నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని అన్నారు. స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగం లో కొనసాగించాలని మూడున్నర ఏళ్లుగా ఉక్కు కార్మిక వర్గం దీక్షలు చేపడుతున్నామని , ఐనప్పటికీ కేంద్ర ప్రభుత్వం దిగిరాక పోవడం దుర్మార్గమన్నారు. ఉక్కు ను కాపాడు కోవడం కోసం రెండు మూడు నెలల్లో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తా మని హెచ్చరించారు. ఇంకా ఈ దీక్షల్లో ఏ. ఐ టి యూ సి నాయకు లు కె. రాజ బాబు, జె. రామకృష్ణ ,బి.ఎం ఎల్ నాయుడు, వి.ఎస్ వర ప్రసాద్, దుర్గా రావు, జి.ఈశ్వర్‌రావు, పి.వి రమణ, మంచాల గోవిందరావు ,జి.ఆనంద్ , జాన్సన్ , మాజీ జెడ్ పి టి సి బొద్దపు రమణ, కాంగ్రెస్ నాయకులు డి. అప్పల నాయుడు పాల్గొన్నారు.






# ప్రతి తల్లికి పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

## ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఏసీడీపీఓ టి. శశికళ

అనకాపల్లి, సెప్టెంబర్ 18 (మనం ప్రతినిధి): సెప్టెంబరు 1 నుండి నెలాఖరు వరకు నిర్వహించబడే పౌష్టికాహార మాహోత్సవాలు భాగంగా బుధవారం అనకాపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఏసీడీపీఓ టి. శశికళ ఆధ్వర్యంలో తగరంపూడి సెక్టార్ పరిధిలో వెంకుపాలెం, సీతానగరం అంగన్వాడి కేంద్రాల్లో తల్లులకు పౌష్టి కాషరంపై అవగాహన కల్పించారు. పౌష్టికాహార మహెూత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం లోపమే అనారోగ్య సమస్యలకు రక్తహీనత కు కారణమని తెలిపారు. పిల్లల బరువు ఎత్తులు కొలిచి పిల్లల పోషణ స్థితిపై తల్లులకు అవగాహన కల్పించారు. కిచెన్ గార్డెన్ సందర్శింపచేసి ప్రతి ఒక్కరి ఇంటి ఆవరణలోను, పెరటి తోటల్లోనూ మొక్కలను పెంచాలని వీటి ద్వారా ఆరోగ్యమంతమైన ఆక్సిజన్ అంది ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం బాలింత గృహ సందర్శించి, తల్లులు బిడ్డలకు పోషకాహారం, తల్లిపాలు పట్టే విధానం గురించి వివరించారు. బాలింతలు కు శ్రీమంతాలు చేశారు. ఈ కార్యక్రమం లో తగరంపూడి సెక్టర్ పర్యవేక్షకురాలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆయా, తల్లులు పాల్గొన్నారు.

# ఇసుక విధానంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

## కష్టాలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న కార్మికులు....సి ఐ టీ యు.

మధురవాడ సెప్టెంబరు 20మనం న్యూస్.....ఇసుక ధరలు విపరీతంగా పెరగడంతో పనులు లేకా తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కార్మికులను ఆర్థికంగా సహాయం చేసీ ఆ దుకోవాలని సిఐటీయు అనుభంద త్రిశక్తి భావన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్ చేసింది .గురువారం కొమ్మాది కూడలి లేబర్ బజారు వద్ద కార్మికులు సిఐటీయు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ప్ల కార్డులు ప్రదర్శించి పెద్దయెత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిఐటీయు జోన్ ఉపాధ్యక్షులు డి అప్పలరాజు మాట్లాడుతూ రోజు పనికోసం కొమ్మాది లేబర్ బజారుకు వచ్చే కార్మికులు ఇసుక ధరలు విపరీతంగా పెరగడంతో పని దొరకక నిరూత్సాహం తో,ఇళ్లకు తిరిగి వెళుతున్నారని అన్నారు.వాళ్ళతో పాటు సాధారణ భవన నిర్మాణ కార్మికులు పనులకు ఉండటం లేదని తెలియజేశారు.నెల రోజులు పైబడి ఇదే పరిస్థితి కొనసాగుతుందని అన్నారు.దీనికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ధ్వజమెత్తారు.ఇసుక ధరలు విపరీతంగా పెరగడంతో సాధారణంగా చిన్న చిన్న నిర్మాణాలు చేసుకునే సామాన్యుల నుంచి, పెద్ద పెద్ద నిర్మాణాలు నిలిచి పోవడం,నెమ్మదించడం జరిగిందని అన్నారు.ఇసుక ఉచితంగా ఇస్తామన్న ప్రభుత్వం,ఇంత దారుణంగా ధరలు పెరిగిన,ఇసుక దొరకక పోయినా పట్టించు కోవడం లేదని విమర్శించారు.వెంటనే ఇసుక ధరలు తగ్గించి,అధుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.పనులు లేకా ఇబ్బందులు పడుతున్నా కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వ ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం చేయకపోతే శనివారం జిల్లా వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకోలు నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి పి రాజశేఖర్, సంఘం నాయకులు డి తిరుపతిరావు, వేంకటేష్,పీ ఈశ్వరరావు,పీ ప్రసాద్,డి త్రినాథ, ఎన్ రాజు, జే రాము తదితరులు పాల్గొన్నారు.



## దుర్గాలమ్మను దర్శించుకున్న జోన్ టూ జెడ్ సి పొందూరు సింహాచలం



మధురవాడ సెప్టెంబరు 20 మనం న్యూస్....గ్రేటర్ విశాఖపట్టణం జోన్ టు నూతన జోనల్ కమీషనర్ గా పొందూరు సింహాచలం గురువారం నాడు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు సమీపంలో ఉన్న దుర్గాలమ్మ ఆలయానికి విచ్చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, రాంబాబు శర్మ తదితరులు వేద మంత్రాలతో ఆశీర్వాదం చేసారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను దుశ్శాలువతో సత్కరించి అమ్మవారి చిత్ర పటాన్ని అమ్మవారి ప్రసాదాన్ని అందజేసారు.జోనల్ కమిషనర్ సత్కరించిన వారిలో ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, సభ్యులు పిళ్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పిళ్లా పోతరాజు, సుందర శ్రీను, పోతిన రాంబాబు ఉన్నారు.

## జోన్- 2 జెడ్సిగా సింహాచలం

మధురవాడ సెప్టెంబరు 20మనం న్యూస్....జివిఎంసి జోన్ -2పరిధి మధురవాడ జోన్ టూ జోనల్ కమిషనర్ గా పొందూరు సింహాచలం గురువారం ఉదయం నుంచి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు అయన మాట్లాడుతూ జోన్ టూ పరిధిలో ఉన్న వార్డుల్లో ఎటువంటి పారిశుధ్య సమస్యలు



వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోని, నీటి ఏద్దడిని నివారణకు, జోన్ టూ పరిధిలో గల ప్రాంతాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అధికారులు, సిబ్బంది సహాయంతో ముందుకు తీసుకెళ్తానని తెలియజేసారు. అనంతరం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టినటువంటి జెడ్ సి కి కార్యాలయం లో వివిధ విభగాలా అధికారులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# తుమ్మపాల రోడ్డుకి తాత్కాలిక మరమ్మతులు

**స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలు తో స్పందించిన పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు**

**ఊపిరి పీల్చుకుంటున్న వాహనదారులు, ప్రయాణికులు**

అనకాపల్లి, సెప్టెంబర్ 19 (మనం ప్రతినిధి): తుమ్మపాల భయానాక రహదారి ని స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆదేశాలు తో తుమ్మపాల రోడ్డు కి తాత్కాలిక మరమ్మతులు కు పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు స్పందించి సహకారం అందించారు. ఎవరు పట్టించుకోని ఈ రోడ్డు సమస్య ను స్థానిక యువకులు ముందుకు వచ్చి భారీ గొయ్యిలు గా మారిన రహదారి సమస్య ను నాగేష్, మిత్ర బృందం కలసి తమ సొంత ఖర్చులు తో ఇటీవల స్థానిక యువకులు శ్రమదానం చేసి క్వారీ బుగ్గి, సిమెంట్ తో భారీ గోయిలకు కొంత వరకు మరమ్మతులు చేశారు. ఈ రోడ్డు చాలా ఏళ్ల గా తీరని సమస్యగా తిష్ట వేసుకొని కూర్చుంది. స్టోన్ మెటల్, క్వారీ బుగ్గి తో గొయ్యిలు కప్పి చేతులు దులుపుకున్నారు. దీనిపై స్టోన్ మెటల్, బుగ్గి పైన తారు వేయకపోవడంతో ఇది ఎన్నో రోజులు గడవకముందే కొద్ది రోజులు లోనే వాహనాలు రద్దీ కి స్టోన్ మెటల్ లేచిపోయి చిన్నపాటి వర్షాలు కు మళ్ళీ గొయ్యిలు ఏర్పడి వర్షపు నీరు నిలిచిపోయి ఈ దారి లో ఏక రీతిగా పగలు, రాత్రి తేడా లేకుండా తిరుగుతున్న క్వారీ లారీల దాటికి అధ్వానంగా తయారైయింది. ఈ రోడ్డు ధ్వంసం అవడం తో ప్రయాణికులు, వాహనదారులు, అనకాపల్లి జిల్లా కేంద్రం లో వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు కు ప్రతిరోజు హాజరయ్యే ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, దినసరి కూలీలు, పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఈ రోడ్డు తో తీవ్ర ఇబ్బందులు పడేవారు. శాశ్వత పరిష్కరం చూపకుండా తాత్కాలిక చర్యలు చేపట్టి తాంబూలాలు ఇచ్చాం తన్నుకు సవ్వండి అన్న రీతిలో ఆర్ అండ్ బి అధికారులు త్రిశంకు స్వర్గం లా వదిలేశారు. ఇటీవల తుపాను కు కూరసిన భారీ వర్షాలు కు ఈ గొయ్యిలలో చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు, మోకాలు లోతు వర్షపు నీటి లో వాహనదారులు ప్రమాదల్లో పడి కాళ్ళు, చేతులకు దెబ్బలు తగిలి గాయాలు పాలై మంచాన పడిన




పరిస్థితులు చూసి చలించి పోయిన స్థానిక నాగేష్ మిత్ర బృందం సొంత ఖర్చులు తో ప్రజలు, వాహనదారులు ప్రమాదాలు బారిన పడకుండా ముందు జాగ్రత్త గా హెచ్చరిక బోర్డులు, ప్రమాదాలకు నిలయంగా మారిన రోడ్డు అడ్డంగా నీళ్ల డ్రమ్ములు పెట్టి సొంత ఖర్చులు తో మోటార్ పెట్టు నీళ్ల తోడించేవారు. ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు పడుతున్న ఆగచాట్లు చూసి మానవత్వం తో స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆదేశాలు తో తుమ్మపాల రోడ్డు తాత్కాలిక మరమ్మతులు కు పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు స్పందించి ప్రజలు ఇబ్బందులు అర్ధం చేసుకొని లారీ క్వారీ బుగ్గిని ఏర్పాటు చేసి ఈ రోడ్డు సమస్య తాత్కాలిక పరిష్కరానికి తన వంతు సహకారం అందించారు. స్థానిక యువత శ్రమదానం చేసి తాత్కాలికంగా కొంత ఊరట కలిగించారు. దీనితో కొంతవరకు వాహనదారులు ఉపశమనం పొందుతున్నారు. సేవభావం, శ్రమదానం తో ముందుకు వచ్చిన నాగేష్, మిత్రులను, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆదేశాలు తో తుమ్మపాల రోడ్డు కి తాత్కాలిక మరమ్మతులు కు తోడ్పాటు అందించిన ఎమ్మెల్యే కొణతాల కి, పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు కు, స్థానిక యూత్ నాగేష్ మిత్ర బృందం ప్రజలు వాహనదారులు, ప్రయాణికులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# ఉత్తమ కళాశాలగా డివిఎన్ గుర్తింపు

అనకాపల్లి, సెప్టెంబర్ 19 ( మనం ప్రతినిధి): అనకాపల్లి పట్టణంలోని స్థానిక దాడి వీరునాయుడు కళాశాలకు కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కాంపిటీన్సిస్ (సిఎస్ సి) నుండి అత్యుత్తమ పురస్కారం లభించింది. ఈ పురస్కారం ప్రతి సంవత్సరం సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదిన సందర్భంగా అందజేస్తారు. ఈ పురస్కారం లభించినందుకు కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ విద్యను, ఉత్తమ నైపుణ్యాలను, ప్రాంగణ నియామకాలు అందజేస్తున్న సంస్థకు ఈ అవార్డు అందజేస్తారన్నారు. ఈ పురస్కారాలను



రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సంస్థలకు మాత్రమే అందించబడుతున్నాయన్నారు. ఈ కోవకు దాడి వీరునాయుడు కళాశాల చెంది ఉండడం ఎంతో ప్రతిష్టాత్మకము, హర్షనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేష్, వైస్ ప్రిన్సిపాల్ వైస్ దయా మాధురి,సి. యస్. సి అధికారి వై. రామ్మోహన్ రావు ,ఎస్ ఆర్ జమీర్, పాల్గొన్నారు.

# తుమ్మపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్క నాటే కార్యక్రమం

**స్వచ్ఛ హే కార్యక్రమం లో భాగంగా జంగిల్ క్లీనింగ్**

అనకాపల్లి, సెప్టెంబర్ 19 (మనం ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అనకాపల్లి స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ భీమర శెట్టి రాంకీ నాయకత్వంలో గురువారం తుమ్మపాల మేజర్ పంచాయతీ స్థానిక సర్పంచ్ తట్టా



పెంటయ్య నాయుడు, ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ఈనెల సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ గాంధీ జయంతి వరకు స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా తుమ్మపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గ్రామ స్వచ్ఛసేవ తల్లి పేరు మీద ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటే కార్యక్రమం చేపట్టారు. అలాగే తుమ్మపాల శంకరం వెళ్లే బొజ్జన్న కొండ రోడ్డు ఇరువైపులా జంగిల్ క్లీనింగ్ కార్యక్రమం కూడా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క యువకుడు యువతీ ప్రతి పుట్టినరోజుకి ఒక మొక్క నాటాలని ఈ ఒక్క మొక్క ఊరంతా వనంగా మారాలని జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారిణి సూచనల మేరకు స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాల్లో ఎక్కడ చెత్త వేయకుండా నిర్మూలించాలని దానికి గ్రామస్తులందరూ సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు చదరం నాగేశ్వరరావు,




తుమ్మపాల సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు, మాజీ సర్పంచ్ కర్రీ బాబి, విల్లూరి చంద్రశేఖర్, రాపేటి రామ్ కుమార్, పీలా విశ్వేశ్వరరావు, కోన అప్పారావు, బుదిరెడ్డి సూరిబాబు, వియ్యపు సింహాచలం యాదవ్, పీలా మురళీ, బిఎంఎస్ నాయకులు గోకువాడ శ్రీరాములు, నాయకులు కాంద్రేగుల రవి చదరం చిన్న, కొన దుర్గ, చ%శీ%దన సునీల్, బొడ్డపాటి చిన్న రాజ రావు కొణతాల రమణ బాబు నాయుడు, పంచాయితీ పాలకవర్గ సభ్యులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు వార్డు నెంబర్లు, ఆరోగ్య కేంద్రం వైద్యులు వాణి, ప్రభుత్వ సిబ్బంది పీహెచ్ సిబ్బంది, వైద్య సిబ్బంది పంచాయతీ కార్యాలయ సిబ్బంది ఏఎన్ఎం లు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# పర్యాటక అవార్డులకు కొరకు జిల్లా నుండి దరఖాస్తుల స్వీకరణ

**దరఖాస్తులకు చివరి తేదీ 22-9-24**
**జిల్లా పర్యాటక అధికారి శ్రీమతి ఎస్వీఎస్ సుబ్బలక్ష్మి**

అనకాపల్లి, సెప్టెంబర్ 19 మనం బ్యూరో:ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 27న నిర్వహించే కార్యక్రమంలో అవార్డుల ప్రధానం కొరకై 2023- 24 సంవత్సరానికి అర్హులైన పర్యాటక రంగాల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పర్యాటక అధికారి శ్రీమతి ఎస్వీఎస్ సుబ్బలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 38 విభాగాల నుంచి 41 అవార్డులకు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తులను టూరిజం వెబ్సైట్ %ఇఇఇ.ఖజ్ఞశీబతీఱంఎ.ర్రశీఙ.ఱఅ% నుంచి డౌన్లోడ్ చేసుకుని పూర్తి చేసిన తర్వాత ఎపి టూరిజం అథారిటీ, 5వ ఫ్లోర్, స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, ఆటోనగర్, విజయవాడ చిరునామాకు ఈ నెల 22లోగా అందజేయాలని కోరారు.ఉత్తమ హెటల్ (5 స్టార్, డీలక్స్), ఉత్తమ హెటల్ (5 స్టార్, 4 స్టార్, 3 స్టార్), ఉత్తమ బడ్జెట్ హెటల్, బెస్ట్ వే సైడ్ ఎమినిటీస్, ఉత్తమ హరిత హెటల్, ఉత్తమ పర్యావరణ అనుకూల హెటల్, ఉత్తమ థీమ్ ఆధారిత రిసార్ట్, హెటల్లోని ఉత్తమ రెస్టారెంట్, ఉత్తమ థీమ్ రెస్టారెంట్, ఉత్తమ స్టాండ్-అలోన్ రెస్టారెంట్, ఉత్తమ చెఫ్, ఉత్తమ చెఫ్ (ఆంధ్రా వంటకాలు), ఉత్తమ స్టాండ్-ఒంటరి కన్వెన్షన్ సెంటర్, బెస్ట్ యూనిక్ టూరిజం ప్రాజెక్టు, టూరిస్టు డెస్టినేషన్ ఉత్తమ పౌర నిర్వహణ (పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు), ఆంధ్రప్రదేశ్ లో పర్యాటకాన్ని ప్రోత్సహించే ఉత్తమ జిల్లా (కలెక్టర్), ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ బీచ్, ఉత్తమ టూరిస్ట్ ఫ్రెండ్లీ రైల్వే స్టేషన్, సినిమా షూటింగ్ ఉత్తమ స్థానం, ఉత్తమ పర్యాటక అనుకూల విమానాశ్రయం, బెస్ట్ టూరిస్టు ఫ్రెండ్లీ బస్ స్టాండ్, స్థానిక పర్యాటక ప్రాజెక్టులు, టూరిజం ప్రాజెక్టు ఉత్తమ సమగ్ర అభివృద్ధి, ఉత్తమ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్, ఉత్తమ ట్రావెల్ ఏజెంట్, ఉత్తమ ట్రావెల్ ఏజెంట్ (బోతింగ్), ల్యాండ్, ఏరో, వాటర్ స్పోర్ట్స్ కోసం బెస్ట్ అడ్వెంచర్ ఇన్బౌండ్ టూర్ ఆపరేటర్ (డొమెస్టిక్), అత్యంత వినూత్నమైన ఇన్బౌండ్ టూర్ ఆపరేటర్ (దేశీయ), టూరిజాన్ని ప్రమోట్ చేస్తున్న బెస్ట్ ఎమర్జింగ్ ట్రావెల్ కంపెనీ, ఉత్తమ పర్యాటక విద్యా సంస్థ, రచన/ప్రచురణలో శ్రేష్ఠత, ఉత్తమ టూరిస్ట్ గైడ్, ఏపీ టూరిజంపై ఉత్తమ చిత్రం, ఉత్తమ పర్యాటక ప్రమోషన్ కొలేటరల్ పబ్లిసిటీ మెటీరియల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యొక్క అత్యంత వినూత్న వినియోగం/ఉత్తమ టూరిజం వెబ్సైట్/పోర్టల్ ప్రమోటింగ్, ఆంధ్రప్రదేశ్ కళ, సంస్కృతి ద్వారా పర్యాటక ప్రచారం, ఎపి టూరిజాన్ని ప్రోత్సహించే ఉత్తమ బ్లాగర్/సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ విభాగాలకు అవార్డులు అందజేయనున్నట్లు వివరించారు.

# గిరిజన గ్రామాలలో

## మలేరియా నివారణకు ప్రత్యేక శిక్షణ

అనంతగిరి సెప్టెంబర్9 (మనంన్యూస్) మండలంలోని కాశీపట్నం సచివాలయంలో మలేరియా అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం మలేరియా నివారణ చర్యల పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అనంతగిరి, భీమవరం, లంగుపర్తి పిన్నకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల హెల్త్ అసిస్టెంట్లనుద్దేశించి మలేరియా అధికారి మాట్లాడుతూ,ఏజెన్సీలో మలేరియా డెంగ్యూ నివారణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు మండలంలోని నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి మలేరియా బాధిత ప్రాంతాలను గుర్తించి నివారణకు చర్యలు తీసుకొని వ్యాప్తి చెందకుండా మలేరియా పిచికారి చేపట్టాలనిఅవగాహనచేసారు.గిరిజన గ్రామాల్లో మలేరియా వ్యాధులు అదుపులో వచ్చేలాగా తమ వైద్య బృందం,ఆరోగ్యశాఖ క్షేత్ర స్థాయి సిబ్బంది, వైద్యాధికారులు గ్రామాలను సందర్శిస్తూ మలేరియా బాధితులకు సకాలంలో మెరుగైన చికిత్స అందిస్తున్నామన్నారు గతంతో పోల్చుకుంటే మలేరియా కేసులు తక్కువగా ఉన్నాయన్నారు.మలేరియా కేసులు నమోదైన గిరిజన గ్రామాలను గుర్తించి మొదటి విడత ఏసీఎం మూడు శాతం మందును గిరిజనుల ఇళ్లకు పిచికారీ చేస్తున్నామన్నారు. ఈ మందును ఆదివాసీలు కచ్చితంగా పిచికారీ చేయించుకోవాలని తెలిపారు. ఈ మందుకు వాసన, రంగు ఉండదన్నారు. ఇళ్లల్లో వాసన వస్తుందని కొంత మంది ఆదివాసీలు పిచికారీకి నిరాకరిస్తున్నారని, దీంతో వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులతో కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. గ్రామాల్లో జ్వరం వచ్చిన వెంటనే ఆదివాసీలు ఆస్పత్రికి వచ్చి రక్త పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఆదివాసీలు పసర మందులు,నాటు వైద్యానికి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎం పి హెచ్ ఇ ఓ నందయ్య,దాలన్న దొర సబ్ యూనిట్ ఆఫీసర్ బాబురావు, ఎంపీ ఎస్ రామచంద్ర, నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.





# విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు

తగరపువలస, సెప్టెంబర్ 19, మనం న్యూస్: ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను నిర్వహించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలమేరకు ప్రత్యేక కార్యక్రమాలను తమ పాఠశాలలో నిర్వహిస్తున్నామని బంగ్లామెట్ట పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు అన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా గురువారం విద్యార్థులకు పాటలు, వ్యాసరచన, ఉపన్యాసాలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించామని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించడమైనదని అన్నారు. జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్. చంద్రకళ, భీమునిపట్నం మండల విద్యాశాఖాధికారులులు1, 2 ఎం.శివరాణి, అట్టాడ జయప్రద, సర్వ శిక్ష అభియాన్ అసిస్టెంట్ ఏ.యం. ఓ. లక్ష్మి సూచనలు, సలహాల మేరకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను నిర్ణయించిన తేదీలలో ఎజెండా ప్రకారము జరిపిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ షేక్ షర్మిల, ఉపాధ్యాయుడు నరహరిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నార్త్ జోన్ ఎసిపిగా అప్పలరాజు

మధురవాడ సెప్టెంబరు 20మనం న్యూస్....మధురవాడ ఎసిపి కార్యాలయంలో నార్త్ జోన్ ఎసిపిగా ఎస్.అప్పలరాజు బుధవారం సాయంత్రం పదవి బాధ్యతలు చేపట్టారు.గతంలో అనకాపల్లి డిఎస్పి గా బాధ్యతలు నిర్వహించారు. అంతర్గత బదిలీలు లో భాగంగా నార్త్ జోన్ సబ్ డివిజన్ ఏసీపీ గా ఎస్. అప్పలరాజు ను నియమించారు.గతంలో ఈయన నగరంలో పలు పోలీస్ స్టేషన్లు లో అదే విధంగా పి ఎం పోలీస్ స్టేషన్లోను సీఐ గా బాధ్యతలు నిర్వర్తించారు. శాంతి భద్రతలకు సంబంధించి భీమిలి నియోజకవర్గం పరిధిలో పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అందరికీ సమన్యాయం, రక్షణ కల్పించాలని ఆదేశించారు. నేర విభాగం పై కూడా దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ప్రజావాణి ద్వారా ప్రజలతో మమేకమై తక్షణమే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన ఎస్ అప్పలరాజు పేర్కొన్నారు.ప్రస్తుతం నార్త్ సబ్ డివిజన్ జోన్ లో శాంతిభద్రతల విషయంలో ఎటువంటి అవంచానియా సంఘటనలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని అయన పేర్కొన్నారు.నార్త్ జోన్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహించి పూర్తి స్థాయిలో ప్రజలకు రక్షణ కలిపిస్తామని అయన పేర్కొన్నారు.



# దిగ్విజయంగా కూటమి వందరోజుల పాలన

**కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్**

భీమునిపట్నం, సెప్టెంబర్ 19, మనం న్యూస్: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో నెరవేరుస్తూ దిగ్విజంగా 100 రోజుల పాలన సాగించిందని టిడిపి యువ నాయకుడు, వేములవలస పంచాయతీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. తక్కువ రోజుల్లో ఎక్కువ ఫలితాలు ప్రజలకు చేరువయ్యేటట్లు చేసి సూపర్ సిక్స్ పథకాలతో పాలనలో సూపర్ సెంచరీ కొట్టింది అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు హామీని రాబోవు దీపావళి పండగ నుంచి అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. నిరుద్యోగులకు మెగా డీఎస్సీ, ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు, పంచాయతీల ఆర్థిక పరిపుష్టికి నిధులు, పేదలకు పెరిగిన పింఛన్లు, రైతులకు ధాన్యం కొనుగోలు బకాయిలు విడుదల చేస్తూ కూటమి ప్రభుత్వం అందరి దృష్టిని ఆకర్షించింది అన్నారు. గత ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని 100 రోజుల్లో ఒక కొలిక్కి తెచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు.



# దేశవ్యాప్తంగా 30న మహా ధర్నా



విశాఖపట్నం సెప్టెంబర్ 19 మనం న్యూస్: కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలంటూ దేశవ్యాప్తంగా 30వ తేదీన మహా ధర్నా చేయడానికి సిఐటియు నిర్ణయించుకుంది.. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులను అర్బన్ చేయాలి వారికి 26 వేల రూపాయలు వేతనం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంటాక్ట్ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ లాంటివి అమలు చేయడం తదితర అంశాలపై మహా ధర్నా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు..

# బొలిశెట్టి సత్యనారాయణపై పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు

విశాఖపట్నం సెప్టెంబర్ 19 మనం న్యూస్ : పవన్ కళ్యాణ్ వెంటనే బొలిశెట్టి సత్యనారాయణ పై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు అచ్యుతరావు మాట్లాడుతూ, బొలిశెట్టి సత్యనారాయణ బినామీ కాంట్రాక్టర్ మాట్లాడే విధంగా మాట్లాడుతున్నారు. బలిశెట్టి సత్యనారాయణ పై జనసేన పార్టీకి



ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. సత్యనారాయణ చేసిన వాక్యాలపై ఏఐటీయూసీ నాయకులకు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్టీల్ ప్లాంట్ కార్మికులను మోసం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. పవన్ కళ్యాణ్ పై మాకు నమ్మకం ఉంది ఆయన కేంద్రంతో మాట్లాడి నాకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఉద్యమ కారులపై బురద జల్లుతున్న బొలిశెట్టి సత్యనారాయణ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# గురజాడ జయంతి పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ పోటీలు

విశాఖపట్నం సెప్టెంబర్ 19 మనం న్యూస్: ఈనెల 21వ తేదీన మహాకవి గురజాడ అప్పారావు 162వ జయంతిని పరిష్కరించుకొని గురజాడ సంస్కృతిక కార్యక్రమా లను నిర్వహిస్తామని సెక్రటరీ నాగేశ్వరరావు తెలిపారు. గురజాడ అప్పారావు ఆలోచనలు, భావనలు యువతలలో తీసుకువెళ్లాలనే భావంతో ఆయన జయంతి వేడుకలను ఘనంగా జరుపుతున్నాము. ఆయన జన్మదినం నాడు విద్యార్థులకు కవితలు, సంస్కృతిక నృత్యం పోటీలు పెట్టి విజయం సాధించిన వారికి బహుమతులు ఇస్తామని అన్నారు.



# శారదా నగర్‌లో ప్రమాదాలకు నిలయంగా డ్రైనేజీ కాలువ

**డ్రైనేజీ కాలువ కట్టారు... పలకలు వేయడం మరిచారు...!!**
**శారదా నగర్ 6 వ వీధిలో దుస్థితి..**
**ఆదమరిస్తే.. అంతే సంగతులు..**
**భయాందోళనలు చెందుతున్న పాఠశాల చిన్నారుల తల్లితండ్రులు, వృద్ధులు**
**పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**





అనకాపల్లి సెప్టెంబర్ 19 (మనం ప్రతినిధి): అనకాపల్లి పట్టణానికి ఆమడ దూరం లో ఉన్న మేజర్ పంచాయితీ కొత్తూరు లో శ్రీనివాస కల్యాణ మండపం పక్కనే ఉన్న శారదా నగర్ 6 వ వీధిలో చాలా కాలం నుండి వీధిలో మురుగు నీరు పోవడానికి సెమెంట్ కాంక్రీట్ కొంత మేర రోడ్డు ను తవ్వి పంచాయతీ



నిధులు తో డ్రైనేజీ కాలువ నిర్మించారు. అయితే సగం వరకు కాలువ పైన పలకలు వేశారు. కానీ మెయిన్ రోడ్డు కు సమీపంలో 100 అడుగులు వరకు చాలా రోజులు గా సిమెంట్ పలకలు, తవ్విన సీసీ రోడ్డు వేయకుండా నిర్లక్ష్యం గా వదిలేశారు. దీనితో ఇటు వైపు రాకపోకలు సాగించే వాహనదారులు తవ్వేసిన సీసీ రోడ్డు, డ్రైనేజి కాలువ పైన సిమెంట్ పలకలు వేయకపోవడం తో ద్విచక్ర, కార్లు వీధిలో కి వెళ్లకుండా సీసీ రోడ్డు తవ్వేయగా మిగిలిన రోడ్డు వీధి సందులో ఇరుకు గా ఉండి, వాహనదారులు ఇబ్బందులు పడుతూ మోటార్ సైకిల్లు స్కిడ్ అయి ప్రమాదాల కు గురి అవుతున్నారు. వీరితో పాటు ఉదయమే పాఠశాల లకు వెళ్లే అభం, శుభం తెలియని చిన్నారులు, వృద్ధులు ఇక్కడ కాలువ ప్రమాదకరంగా మారడం తో పాఠశాల లకు వెళ్లే చిన్నారులు, తల్లితండ్రులు, వృద్ధులు భయాందోళనలు చెందుతున్నారు. అలాగే కాలువ పై కప్పు లేకపోవడం తో మురుగు నీరు లో దోమలు ప్రభలి తీవ్రంగా దాడి చేస్తున్నాయని, ఇళ్ల ముందు డ్రైనేజీ కాలువ కు పలకలు వేయకపోవడం తో ఇళ్ల లోనికి వెళ్లాడని దారి లేక చిన్న, చిన్న చెక్క ముక్కలు, పాత తలుపులు వేసుకొని దాటడం ఒక యతనా మారిందని, పంచాయితీ అధికారులు లకు, ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకున్న నాథుడే కనపడటం లేదని 6 వీధి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలువ కష్టాలు ఎప్పుడు పోతాయో తెలియడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ ఈఓ తక్షణమే స్పందించి డ్రైనేజి కాలువ పైన సిమెంట్ పలకలు, డ్రైనేజి కాలువ నిర్మాణం కోసం తవ్వేసిన సీసీ రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని స్థానిక ప్రజలు, చిన్నారులు, తల్లితండ్రులు, వృద్ధులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆల్ ఇండియా రేడియో స్టేషన్‌లో

# స్వచ్ఛత హి సేవాపై కమిషనర్ ప్రసంగం

విశాఖపట్నం, సెప్టెంబరు-19 మనం న్యూస్: స్వచ్ఛభారత మిషన్ ఆదేశాల మేరకు దేశమంతా జరుగుతున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రజలు భాగస్వాములు కావాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆల్ ఇండియా రేడియోలో గురువారం ప్రసంగించారు. స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమాలలో భాగంగా స్వచ్ఛత స్వభావం, స్వచ్ఛత సంస్కారం పరిశుభ్రతకు నిదర్శనమని ఆయన తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్-2024 లో మొదటి స్థానం మే లక్ష్యంగా ప్రజల సహకారంతో కృషి చేస్తున్నట్లు కమిషనర్ వివరించారు.

అనంతరం ఆల్ ఇండియా రేడియో అధికారులతో కలిసి "అమ్మ పేరుతో ఒక మొక్క" అనే నినాదంతో



రేడియో స్టేషన్ ఆవరణలో ఆయన మొక్కను నాటి అందరికీ స్ఫూర్తిని కలిగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరం 28 శాతం పచ్చదనం కలిగి ఉందని, దానిని ప్రజల సహకారంతో 50 శాతం పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఇంటిలో చెత్తను విభజించి తడి చెత్త నుండి ఎరువును తయారుచేసి ఆ ఎరువుతో ఇంటి ఆవరణలో మొక్కలను పెంచినట్లయితే ఆర్థిక లాభం పొందడమే కాకుండా, నగర పచ్చదనానికి దోహదపడుతుందన్నారు. అలాగే జీవీఎంసీ పలు రోడ్ల సెంటర్ మీడియన్లలో, కూడళ్ళు, గ్రీన్ బెల్ట్ లలో మొక్కలను నాటి పచ్చదనంతో నందనవనంగా తీర్చిదిద్ది ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా యువత మొక్కలను నాటి, చెట్లను పెంచేందుకు ముందుకు రావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో విశాఖపట్నం ఆల్ ఇండియా రేడియో స్టేషన్ సుబ్బారావు, ప్రోగ్రామ్ హెడ్ సూర్యప్రకాశరావు, డ్యూటీ ఆఫీసర్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## కడుతుల గ్రామంలో మంచినీటి ట్యాంక్

# నిర్మాణానికి భూమి పూజ

ముంచంగిపుట్టు సెప్టెంబర్ 19 (మనం న్యూస్): జల జీవన్ మిసన్ 6.40 లక్షల నిధులతో మండలంలో గల పనసపుట్టు పంచాయితీ కడుతుల గ్రామంలో మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి స్థానిక సర్పంచ్ జనం నోయిన , ఎంపీటీసీ కమల గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నోయిన మాట్లాడుతూ.. 6.40 లక్షల రూపాయల నిధులతో మంచినీటి ట్యాంక్ నిర్మాణం పూర్తయితే పైపులైన్ల ద్వారా ప్రతి ఇంటింటికి మంచినీటి సౌకర్యం కలుగుతుందని ఆమె అన్నారు. నీటి ట్యాంక్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి గ్రామ ప్రజలకు అందుబాటులో తేవాలన్నారు. ట్యాంకు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సదరు కాంట్రాక్టర్ కు ఆమె సూచించారు. ఈ ట్యాంక్ నిర్మాణ పనులు పూర్తి అయితే పైపులైన్ల ద్వారా ఇంటింటికి నీటి సరఫరా



జరుగుతుందని, మహిళలకు నీటి కష్టాలు తీరుతుందని ఆమె గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ముక్త, వైసీపీ నేత జె తిరుపతిరావు, రఘురాం నీలాంబరం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ ప్రారంభించిన గంటా శ్రీనివాస్

మధురవాడ సెప్టెంబరు 20మనం న్యూస్.... జీవీఎంసీ జోన్-2 పరిధి 5వ వార్డులో మారికవలస కూడలిలో అన్నా క్యాంటీన్ ను భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలకు కడుపునిండా భోజనం పెట్టే ఈ గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు మానసపుత్రిక అన్నా క్యాంటిన్ కార్యక్రమం అని, ప్రజలు కూడా ఈకార్యక్రమానికి సహకరించాలని కోరారు.





సేవాభావంతో ముందుకు వచ్చి అన్న క్యాంటీన్లకు విరాళాలు ఇచ్చి పేదల కడుపు నింపడంలో మీ వంతు పాత్ర పోషించాలని గంటా పిలుపునిచ్చారు. నాడు స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో డొక్కా సీతమ్మ గోదావరి దాటి వచ్చిన ప్రతీ ఒక్కరికీ కడుపునండా అన్నం పెట్టేవారని ఏ సౌకర్యాలు లేని సమయంలోనే పేదల కడుపు నింపిన గొప్ప మహోన్నత వ్యక్తిత్వం కలిగిన గొప్ప మానవతావాధి డొక్కా సీతమ్మ అని కొనియాడారు. పేదవాడి కడుపునింపేందుకు భవనాలు నిర్మించి పరిశుభ్రమైన వాతావరణంలో, నాణ్యమైన భోజనాన్ని రూ. 5కే అందించామని చెప్పారు. కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ జనసేన టిడిపి ఇన్చార్జిలు కోరాడ రాజబాబు, సందీప్ పంచకర్ల, 5వ వార్డు టిడిపి కార్పొరేటర్ మొల్లి హేమలత స్థానిక టిడిపి నాయకులు మొల్లి లక్ష్మణరావు, వాంద్రాశి అప్పలరాజు, బోయ శ్రీను, రమాదేవి, నాగోతి వెంకట సత్యనారాయణ (జపాన్), పొట్టి ప్రసాద్, గల రవి, కొండపు రాజు, ఇయ్యపు నాయుడు, ఈగల అప్పలనాయుడు, ఆనందరావు, కామరాజు, ముచి రామనాయుడు, బొడ్డేపల్లి రంగా, చక్రి, ఎం. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## 81 వ వార్డు అంగన్వాడి స్కూల్లో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, పోషకాహారాలు పంపిణీ

అనకాపల్లి, సెప్టెంబర్ 19 (మనం ప్రతినిధి): అనకాపల్లి పట్టణంలోని స్థానిక 81వ వార్డులో పాత 19వ వార్డు అంగన్వాడి స్కూల్లో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, పోషక ఆహారాలు పంపిణీ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్ల గణేష్ మాజీ కౌన్సిలర్ జనసేన నాయకులు పెతకంశెట్టి జగన్మోహనరావు మల్ల రామకృష్ణ పిలా రమణారావు మల్ల జగదీష్ కొణతాల శ్రీనివాసరావు అంగన్వాడి టీచర్ బుద్ధ త్రివేణి, కార్యకర్త లక్ష్మి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21 అల్లూరి విజ్ఞాన కేంద్రంలో గురజాడ జయంతి వేడుకలు

విశాఖపట్నం సెప్టెంబర్ 19 మనం న్యూస్: ఈనెల 21 సెప్టెంబర్ గురజాడ అప్పారావు 162 వ జయంతి సందర్భంగా గురజాడ సాంస్కృతి వేదిక ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం లో సెప్టెంబర్ 21వ తారీఖున ఉదయం నుంచి సాయంత్రం వరకు జయంతి ఉత్సవాలు జరుగుతాయని, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కవితలు, హెూలా హప్ పోటీలు, మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు సాంస్కృతిక ప్రదర్శనలు , జయంతి సభ అనంతరం పోటీలో పాల్గొన్న కళాకారులకు, విద్యార్థులకు బహుమతి ప్రదర్శన ఉంటుందని గురజాల సాంస్కృతి వేదిక కార్యదర్శి దండు నాగేశ్వరరావు మీడియాకు తెలియజేశారు.



జర్నలిస్ట ఎన్ ఎన్ఆర్ మాట్లాడుతూ గురజాడ అప్పారావు అడుగుజాడల్లో ప్రస్తుతం సమాజం కచ్చితంగా నడవాలని ఆయన జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్న సాంస్కృతిక వేదిక ను అభినందిస్తూ ఈ కార్యక్రమంలో నగరం ఉన్నటువంటి యువత అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గురజాడ సాంస్కృతి వేదిక బాధ్యులు %ఎ% అప్పారావు, ఫ్రాన్సిస్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం షార్ట్ ఫిల్మ్ విభాగ భాద్యులు ఏల్లాజి, అబ్దుల్ అహ్మద్ అష్రాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయదారుల సంఘం ఆధ్వర్యంలో ఆనకట్ల వద్ద శ్రమదానంతో పూడికతీతలు



అనకాపల్లి, సెప్టెంబర్ 19 (మనం ప్రతినిధి): అనకాపల్లి మండలం తుమ్మపాల గ్రామం వ్యవసాయదారుల సంఘం వారి ఆధ్వర్యంలో గురువారం సంఘ సభ్యులు, అభ్యుదయ గల రైతులు సహాయ సహకారాలతో ఆనకట్ల దగ్గర ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెట్లు, మట్టి పూడికతో నిండుపోయి ఉండటంతో వరి పంటకు నీరు రాకపోవడంతో తుమ్మపాల వ్యవసాయదారుల సంఘం ఆధ్వర్యంలో రైతులు స్వచ్ఛందంగా పాల్గొని చెట్లు, పూడికలను తొలగించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయదారుల సంఘం సెక్రటరీ పథకం శెట్టి బలరాం, వ్యవసాయదారి సంఘం మాజీ అధ్యక్షులు కొడతాల మోది నాయుడు, పాల సోసైటీ మాజీ అధ్యక్షులు బొడ్డేడ రమణబాబు, ఆడారు సూరిబాబు, కొణతాల వెంకటరమణ, బొడ్డెడ ఫణింద్ర, కొణతాల నూకరాజు తదితర రైతులు పాల్గొన్నారు.



## సీఐ ను కలిసిన రేవళ్ల పాలెం సభ్యులు

మధురవాడ సెప్టెంబరు 20 మనం న్యూస్.... పిఎం పాలెం శాంతిభద్రతల రక్షణ సీఐ గా ఇటీవల కాలంలో పదవి బాధ్యతలు చేపట్టిన బాలకృష్ణ ను రేవళ్ళ పాలెం గ్రామ సభ్యులు పోతిన శ్రీనివాస రావు, పిళ్ళా రమణ బాబు గురువారం నాడు మర్యాదపూర్వకముగా కలిశారు. ఈ సందర్బంగా సీఐ బాలకృష్ణ ను దుస్సాలువతో సన్మాంచి అభినందనలు తెలియజేసారు.



## టేకు కలప స్వాధీనం

### ఎఫ్ఎస్ఓ రాము బులోరా వ్యాన్ సీజ్

రాజవొమ్మంగి సెప్టెంబరు 19 మనం : మండలంలోని వట్టిగడ్డ నుండి అనకాపల్లి జిల్లా కృష్ణదేవి పేట బొలెరో వాహనంలో అక్రమంగా తల్లిస్తున్నరూ 12 వేలు విలువైన టేకు కలపను స్వాధీనం చేసుకొని బొలెరోవ్యాన్ సీజ్



చేసినట్లు రాజవొమ్మంగి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రాము తెలిపారు. బుధవారం రాత్రి సుమారు 0.7 సిఎంటి ల 6%ఇ%6 సైజులు కలిగిన టేకు మంచం కలప అక్రమంగా బొలెరో వాహనంలో తరలిస్తుండగా రాజవమ్మంగి ఎమ్ కె రైస్ మిల్ సమీపంలో తమ సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నట్లు సెక్షన్ ఆఫీసర్ రాము తెలిపారు. స్థానిక రేంజ్ అధికారి మడకం అబ్బాయి దొర ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి రికార్డులు సబ్ డిఎఫ్ వో ఆఫీస్ కు తరలించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడిలో ఎఫ్ ఎస్ ఓ రాము, ఎఫ్ బి ఓ ప్రసాద్, చెరుకుంపాలెం, రాజవొమ్మంగి బేస్ క్యాంప్ సిబ్బంది ఉన్నారు. కలప అక్రమ రవాణా కు పాల్పడితే శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఫారెస్ట్ రేంజ్ అధికారి మడకం అబ్బాయి దొర, ఎఫ్ ఎస్ ఓ రాము హెచ్చరించారు.

# 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో అనుకున్న లక్ష్యాలను సాధించాలి

**జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి**



అనకాపల్లి, సెప్టెంబరు 19 మనం బ్యూరో :- జిల్లాలో 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో అనుకున్న లక్ష్యాలను సాధించాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి పాల్గొన్నారు. జిల్లాలో 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో వివిధ శాఖల లక్ష్య సాధనలో పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి 15 రోజులకు ఒకసారి నిర్దేశిత లక్ష్యాలు సాధించడంలో వివిధ శాఖలు పురోగతి సాధించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా కొన్ని శాఖల పనితీరు మెరుగుపరుచుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 20వ తేదీ నాటికి నిర్దేశించిన లక్ష్యాలను అన్ని శాఖల అధికారులు పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో సిపిఓ రామారావు, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. శ్రీనివాసరావు, డి ఎం హెచ్ ఓ డాక్టర్ బాలాజీ, వ్యవసాయ, హార్టికల్చర్, సెరికల్చర్, డిఆర్డిఏ, పశుసంవర్ధక, మత్స్య, డ్వామా, మెప్మా, మైన్స్ అండ్ జియాలజీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, విద్యా, ఫారెస్ట్ శాఖల అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం ఎస్ఐగా రమేష్ బాధ్యతలు స్వీకరణ



నర్సీపట్నం సెప్టెంబర్ 19 మనం న్యూస్:- నర్సీపట్నం పట్టణ ఎస్ఐగా రమేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కోటపాడు మండలం ఎం.కోడూరు పోలీస్ స్టేషన్ నుంచి బదిలీ పై నర్సీపట్నం పోలీస్ స్టేషన్ కు రావడం జరిగింది. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## బాల గణపతి యూత్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన

**స్వామివారిని దర్శించుకున్న మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు**



దేవరాపల్లి, సెప్టెంబర్ 19 మనం న్యూస్:- వినాయక నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మండల కేంద్రం దేవరాపల్లి రామాలయం నందు బుధవారం రాత్రి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.బాల గణపతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో వందలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. అదే సమయంలో స్వామివారిని మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జెడ్పిటిసి కర్రి సత్యం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు వరదపురెడ్డి లలితా నాయుడు,కె.వి రమణ, వరదపురెడ్డి సింహాచలం నాయుడు, సోమిరెడ్డి పేరునాయుడు, గొర్రెపోటు రమాదేవి, బాల గణపతి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన బాలుడు కుటుంబాన్ని పరామర్శించిన శాసనసభ్యులు బండారు

దేవరాపల్లి సెప్టెంబర్ 19 మనం న్యూస్ : మండలంలోని ములకలాపల్లి గ్రామానికి చెందిన వడగళ్ల యశ్వంత్ (12 )సంవత్సరాలు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన విషయం తెలిసిందే మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ గురువారం యశ్వంత్ కుటుంబాన్ని పరామర్శించారు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ములకలాపల్లి గ్రామానికి చేరుకొని యశ్వంత్ కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చిటిమరెడ్డి సూర్యనారాయణ శరకాన సూర్యనారాయణ ,టిడిపి మండల ఉపాధ్యక్షులు చల్లా నానాజీ ,కొమర బాబురావు ,సోమిరెడ్డి గోవిందా,ములకలాపల్లి ప్రసాద్ రెడ్డి శ్రీను కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ లోపం..

# గుత్తేదారులు ఇష్టారాజ్యం..

**నాణ్యతలేని సవాడిమామీడి రహదారి వంతెన నిర్మాణం**

**నాణ్యమైన వంతెన కావాలి**

**గిరిజన సంఘ నాయకులు సునీల్ కుమార్ డిమాండ్!**



పెదబయలు సెప్టెంబర్ 19మనం న్యూస్ : అల్లూరి జిల్లా పెదబయలు మండలం గోమంగి పంచాయతీ సవాడి మామిడి గ్రామ రహదారి బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యత లేకుండా కడుతున్నారని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు జంపరంగి సునీల్ కుమార్ గురువారం గ్రామం లో పర్యటిచ్చి అయన మాట్లాడుతూ కాంట్రాక్టులకు అడగగా ఎటువంటి నాణ్యత లేకుండా చేసుతనరాని అడగగానే మ పరిమానలుమాకు ఉటుందాని మీకు ఎదుకు అని ఆగ్రహం గా చెప్పారు కావున సంబధిత అధికారులు పర్యవేక్షణ చేసి నాణ్యత గా వాతేనా చేయాలని డిమాడ్ చేశారు కమిషన్లు మెక్కటానికే ప్రజాభివృద్ధి కానే కాదు కాబట్టి ఇటువంటి వారిపై వెంటనే సంబంధిత పంచాయతీ ఇంజనీరింగ్ అధికారులు పున పరిశీలన చేయాలని లేకపోతే గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు.

## గొలుగొండ ఎస్ఐ ఆధ్వర్యంలో నాటు సారా భట్టీలపై దాడి

**2 వేల లీటర్ల బెల్లపు ఊట స్వాధీనం, ధ్వంసం**



గొలుగొండ సెప్టెంబర్ 19 మనం న్యూస్ :-మండలంలోని ఏటిగైరంపేట పంచాయతీ శివారు ముంగర్లపాలెం గ్రామ సరిహద్దులో గొలుగొండ ఎస్ఐ పి రామారావు తన సిబ్బంది తో కలిసి సారా బట్టిలపై దాడి చేసి 2000 వేల బెల్లపు ఊట స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో నాటు సారా నిర్మూలన కొరకు తయారీకి సిద్ధమవుతున్న వారి గురించి తెలియజేస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో మహా గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్, జనసేన ఇంఛార్జి భీమరశెట్టి రాంకీ**



అనకాపల్లి, సెప్టెంబర్ 19 (మనం ప్రతినిధి): అనకాపల్లి పట్టణం లోని స్థానిక రింగ్ రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో మహా గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపులో భాగంగా బుధవారం వినాయక నిమజ్జోత్సవం కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, జనసేన ఇంఛార్జి భీమరశెట్టి రాంకీ లు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయకుని ఊరేగింపు యాత్ర ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణా తరగతులు ప్రారంభం



భీమునిపట్నం, సెప్టెంబర్ 19, మనం న్యూస్: కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 వ ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరాం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలిగొట్ల శ్రీరాం మాట్లాడుతూ తమ ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో భాగంగా పేద మహిళల కొరకు ఈ కుట్టు శిక్షణా తరగతులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇప్పటికే 9 బ్యాచ్ లు పూర్తి చేయగా 10 వ బ్యాచ్ ప్రారంభించామని అన్నారు. ఈ బ్యాచ్ నందు 45 మంది మహిళలు ఇప్పటికే చేరడం జరిగిందని, ఇంకా ఆసక్తి గల మహిళలు ఉంటే 9643222666 నెంబర్ కు సంప్రదించి చేరవచ్చని అన్నారు.

# స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో అధికారులు ప్రణాళికలు రూపొందించి వాటి అమలుకు కృషి చేయాలి

## రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్

అనకాపల్లి, సెప్టెంబర్ 19 మనం బ్యూరో: స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో అధికారులు ప్రణాళికలు రూపొందించి వాటిని అమలు చేసేందుకు కృషి చేయాలని రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ అన్నారు. గురువారం ఉదయం చీఫ్ సెక్రటరీ విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ జిల్లాల్లో స్వర్ణాంధ్ర జిల్లా విజన్ ప్లాన్ అక్టోబర్ 15వ తేదీ నాటికి రూపొందించాలని తెలిపారు. ఈనెల



30వ తేదీలోగా మండల స్థాయిలో ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలని ఆదేశించారు. ఇదే క్రమంలో స్వర్ణాంధ్ర కొరకు రానున్న ఐదేళ్లకు వార్షిక ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రతి ఏటా లక్ష్యం ఏంటో వార్షిక ప్రణాళికలో పొందుపరుస్తూ డాక్యుమెంటరీ సిద్ధం చేయాలన్నారు. తీర ప్రాంతాలున్న జిల్లాలో మత్స్య సంపద వృద్ధిని ఉటంకిస్తూ ప్రణాళికలు ఉండాలని ఆయన పలు సూచనలు చేశారు. అనకాపల్లి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తో పాటు జిల్లా అధికారులు హాజరయ్యారు.

# విద్యుత్ సరఫరాకి అంతరాయం


మధురవాడ సెప్టెంబరు 20మనం న్యూస్....జోన్ 3 ఎలక్ట్రికల్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు కొమ్మాది సబ్ స్టేషన్ కి చెందిన 11కేవి నవోదయ ఫీడర్ పై మరమ్మత్తుల పనులు చేపడుతున్నారు. శుక్రవారం ఉదయం 09:00 నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు కొమ్మాది జంక్షన్,వైభవ్ నగర్,ప్రశాంతి నగర్,రిక్షా కాలనీ,అష్టలక్ష్మి టెంపుల్ ఏరియా,గాయత్రి కాలేజ్ ఉమెన్స్,గాయత్రి కాలేజ్ కో ఎడ్యుకేషన్,అన్నమరాజు నగర్ లేఔట్,డి ఆర్ కే రాజు లేఔట్,జి సి సి లేఔట్ మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు కొమ్మాది సబ్ స్టేషన్ ఎలక్ట్రికల్ ఎఇ డి. నరేష్ తెలిపారు.ఆ ప్రాంతాల ప్రజలందరు సహకరించాలాని కోరారు.

# రేవల్లపాలెం రోడ్డు లో ఘనంగా అన్నసంతర్పణ కార్యక్రమలు

## ముఖ్య అతిధిగా పాల్గొన్న గరే గురునాధ్



మధురవాడ సెప్టెంబరు 20మనం న్యూస్ ....గణపతి ఉత్సవాల్లో భాగంగా జివిఎంసి ఆరో వార్డు లో సౌజన్య స్వీట్స్ అండ్ బేకరీ కెవిఆర్ క్యాటరింగ్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం నాడు కమిటీ సభ్యులు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిడిపి విశాఖ పార్లమెంటరి తెలుగు యువత ఉపాధ్యక్షులు, కె వి ఆర్ క్యాటరింగ్ అధినేత గరే గురునాథ్ పాల్గొని ఆర్ హెచ్ కొలనీలో కూడా అన్నదానం కార్యక్రమం అయన చేతుల మీదుగా ప్రసాదాన్ని అందజేశారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నసంతర్పణ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమం లో ఆరోవార్డు టిడిపి బిసి సెల్ అధ్యక్షులు రెడ్డి సత్యనారాయణ పిల్ల రమేష్ కొల్లిబాబ్జి , కొరగంజి సూరిబాబు, కొప్పాక రామకృష్ వాండ్రసి భాస్కర్ పాపా రెడ్డి మరియు కమిటీ వెంకటేష్ సంజీవ్ సతీష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# విశాఖలో అన్నా కాంటీన్స్ ప్రారంభోత్సవం

విశాఖపట్నం, సెప్టెంబర్ 19 మనం న్యూస్: విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 25 అన్న కాంటీన్స్ ఏర్పాటు చేయాల్సి ఉండగా శుక్రవారం 16 కాంటీన్స్ ప్రారంభించారు, రేపు 5 కాంటీన్స్ 21 వ తేదీ 2 కాంటీన్స్ ప్రారంభించడం జరుగుతుంది అని జీవీఎంసీ కమీషనర్ పీ. సంపత్ కుమార్ తెలిపారు, ఈ సందర్భంగా ఇండస్ట్రియల్ ఎస్టేట్ ,కంచరపాలెం లోని అక్షయ పాత్ర ఫౌండేషన్ వంటశాల ను సందర్శించి అన్నా కాంటీన్స్ కొరకు అధునాతన పరికరాలతో వంట చేయు విధానము ను గురించి అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమములో డాక్టర్ నిష్కించిన భక్తదాస అక్షయ పాత్ర ఫౌండేషన్ ప్రెసిడెంట్ వంట చేయు విధానమును జీవీఎంసీ కమీషనర్ కి వివరించారు . జీవీఎంసీ కమిషనర్ అధునాతన పరికరములతో వంట చేయు విధానం , శుచి శుభ్రతా విధానాలు బాగుగా ఉన్నాయి అని సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది.



# రైతులు ఖరీఫ్ పంటను తప్పకుండా రిజిస్టర్ మరియు ఈ కేవైసీ చేయించుకోవాలి

గొలుగొండ19,మనం న్యూస్: గొలుగొండ మండలం లో ఈ పంట నమోదు కార్యక్రమం జరుగుతుంది కావున ఈ పంట గురించి అందరి రైతులకి ప్రతి సంవత్సరం ఖరీఫ్ తప్పకుండా తమ యొక్క పంటను రిజిస్టర్ చేసుకోవాలని ఆశిస్తారు, అదేవిధంగా రైతు సేవాకాంద్రాలను సందర్శించి వ్యవసాయ సహాయకులు ద్వారా తమ యొక్క పంటను రిజిస్టర్ చేయించుకుంటారు అయితే ఈ రిజిస్టర్ చేసుకున్న పంటను తప్పనిసరిగా మీ యొక్క ఓటీపీ ద్వారా గాని వేలిముద్రలు సేకరించి గాని ఈకే వైసి చేసుకోవాల్సి ఉంది అని, అందువలన ప్రతి రైతు తమ దగ్గర్లోని రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సహాయకులు సందర్శించి తప్పకుండా ఈ కేవైసి చేసుకోవాల్సిందిగా వ్యవసాయ శాఖ అధికారులు కోరారు. ఈ కేవైసీ చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం వారి తరపున వచ్చే అనేక రాయితీలు అనగా పంటల భీమా ధాన్యం కొనుగోలు ప్రకృతి వైపరీత్యాల వలన ఏమైనా పంట నష్టం జరిగినా ఈ నమోదు రైతులకు ఈ కేవైసీ చేసుకున్న రైతులకు మాత్రమే ఈ లభ్యత వర్తిస్తుంది అని తెలిపారు. అందువలన ప్రతి రైతు ఈ విషయాన్ని గమనించి దగ్గరలోని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి మీ యొక్క ఈకేవైసీని చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ప్రభుత్వం వారు ఈ నెల 23 వరకు మాత్రమే సమయము ఇచ్చి ఉన్నారు అందువలన అందరూ కూడా ఈకేవైసీ చేసుకోవాలి అని రైతులకు తెలియ చేసారు.



# భీమిలి జోనల్ కమిషనర్‌గా పి. ప్రేమ ప్రసన్న వాణి

భీమునిపట్నం, సెప్టెంబర్ 19, మనం న్యూస్: జీవిఎంసీ జోన్ 1 భీమిలి జోనల్ కమిషనర్ గా పి. ప్రేమ ప్రశన్న వాణి గురువారం భాద్యతలు స్వీకరించారు. ఈమె మన్యం జిల్లా సాలూరు మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తూ బదిలీ పై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ జోనల్ కమిషనర్ గా పనిచేసిన కే. కనక మహాలక్ష్మి బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో కొత్త జెడ్సి ని జోనల్ అధికారులు, సిబ్బంది సాదరంగా ఆహ్వానించినారు.

